


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం | 05 మే 2025 పేజీలు 8


### ప్రశాంతంగా నీట్ యూజి

# పరీక్షల నిర్వహణ


పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన


ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన పూజలు చేస్తున్న మంత్రి బిసి దంపతులు


2018లో శంఖుస్థాపన శిలాఫలకం

అది 2018 సంవత్సరం అప్పటి టిడిపి ప్రభుత్వం నంద్యాల సబ్ కలెక్టర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.వందల ఏళ్ల బ్రిటిష్ కాలం నాటి భవనం స్థానంలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అప్పటి రెవెన్యూ మురియు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి కె.ఇ. కృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. ఇప్పటికి నిండా ఆరున్నరేళ్లు కావస్తున్న భవన నిర్మాణం శంఖుస్థాపనకే పరిమితమైంది. ప్రస్తుతం మూడవ ప్రభుత్వం కొలువుతీరి పాలన సాగిస్తుంది. ప్రస్తుతం నిర్మాణం చేపడితే పునః నిర్మాణ వ్యయం రూ.3.50 కోట్ల అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2018వ సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, శంకుస్థాపన పనులను రద్దు చేస్తూ జీఓ విడుదల చేసిన విషయం పాఠకులకు విధితయే. వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండవ పార్లమెంటు స్థానమైన నంద్యాలను జిల్లాను చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై నంద్యాల జిల్లా ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో శంకుస్థాపనోత్సవానికే పరితమైన నంద్యాల సబ్ కలెక్టర్ భవన నిర్మాణంపై మేజర్ న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

- శంఖుస్థాపనకే పరిమితమైన భవన నిర్మాణం
- ముచ్చటగా మూడవ ప్రభుత్వం
- ఆనాటి అంచనా వ్యయం రూ.2.25 కోట్లు
- పున:నిర్మాణ అంచనా వ్యయం రూ.3.50 కోట్ల పై మాటే
- టీడీపీ ప్రభుత్వ అభివృద్ధి పనులను రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వం పై కోటి ఆశలు

### నంద్యాల సబ్-కలెక్టర్ భవన నిర్మాణానికి

# నిండా అరున్నరేళ్లు

2లో



నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయం


కలెక్టర్ రాజకుమారి

### ప్రశాంతంగా ముగిసిన

# నీట్-2025 పరీక్షలు

**నంద్యాల కల్చరల్,నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్(నీట్) పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి మిగతా 2లో

- 1,144 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ మందజావళి ఆల్ఫోన్స్

### కఠోర దీక్ష చేస్తే

# దేనినైనా సాధించగలం

**కర్నూలు,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కఠోర శ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ మహర్షి నిరూపించారని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. ఆదివారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో భగీరథ మహర్షి చిత్రపటానికి కలెక్టర్, సగర, ఉప్పర సంఘం నాయకులు మిగతా 2లో


పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

### దివి నుండి గంగను భువికి తెచ్చిన మహనీయుడు

# శ్రీ భగీరథ మహర్షి

- రాష్ట్ర న్యాయ శాఖ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్
- ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు


శ్రీభగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేసి పూజల్లో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

సూర్య
www.suryaa.com
సోమవారం | 05 మే 2025

# నంద్యాల సబ్ కలెక్టర్ భవన నిర్మాణానికి నిండా ఆరున్నరేళ్లు

(మొదటి పేజి తరువాయి)

బ్రిటిష్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసింది. నంద్యాల జిల్లా కేంద్రంలో 1891వ సంవత్సరంలో నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. 134 సంవత్సరాలుగా ఆ భవనంలోనే సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు విధులు నిర్వహిస్తున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీ విజయంసాధించినతర్వాత 2018వ సంవత్సరం అక్టోబర్ 9న సబ్ కలెక్టర్ కార్యాలయం స్థానంలో నూతన సబ్ కలెక్టర్ కార్యాలయానికి శంకుస్థాపన జరిగింది. సిసిఎల్ఎ నిధుల నుంచి 2.25 కోట్ల అంచనా వ్యయంతో అప్పటి ఉప ముఖ్యమంత్రి కేఇ కృష్ణమూర్తి,శాసనమండలి చైర్మెన్ ఎన్ఎండిఫరూక్,ఇన్చార్జ్ మంత్రి కాల్వ శ్రీనివాసులు, మంత్రి భూమా అఖిలప్రియ, జిల్లా పరి షత్ చైర్మెన్ మల్లెల రాజశేఖర్, ఎంపి ఎస్పీవైరెడ్డి, రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్లు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. సభాధ్యక్షులుగా నంద్యాల శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి వ్యవహరిం చారు.

2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా అప్పటి టీడీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సార్వత్రిక ఎన్నిక ల్లో వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత అప్పటి టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను రద్దు చేసింది. 25శాతం మేరకు పనులు పూర్తయిన అభివృద్ధి పనులను రద్దు చేస్తూ జీవో విడుదల చేసింది. వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ళు గడచినా నూతన భవన నిర్మాణం ఊసే ఎత్తలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుంది. మూడు ప్రభుత్వాలు పాలన సాగించినా నూతన భవన నిర్మాణానికి ఒక్క ఇటుక పడలేదు. గడచిన ఆరున్నరేళ్ళుగా సబ్ కలెక్టర్ భవన నిర్మాణం శంకుస్థాపనకే పరిమితమై శిలా ఫలకం దర్శనమిస్తుంది. భవన పునః నిర్మాణం చేపడితే అంచనా వ్యయం రూ. 3.5 కోట్ల పై మాటే అవుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నంద్యాల జిల్లాగా మారింది. కొత్త జిల్లాలో నూతన సబ్ కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వంపై ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు.

# ప్రశాంతంగా నీట్ యూజి పరీక్షల నిర్వహణ

**- 98.10 శాతం విద్యర్థులు హాజరు**
**- పరీక్ష కేంద్రద్రాలను పరిశీలించిన కర్నూలు కలెక్టర్ పి.రంజిత్ బాషా**
**- పరీక్ష కేంద్రద్రాల వద్ద బందోబస్తు నిర్వహించిన అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా**

**కర్నూలు క్రైం,కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో నీట్ యుజి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, 98.10శాతం విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం నగరంలోని సిల్వర్జూబ్లీ కళాశాల మరియు క్లస్టర్ యూనివర్సిటీలో నీట్ యుజి పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు నగరంలోని 16పరీక్షా కేంద్రాల్లో నీట్ యుజి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, ఇందులో 4381 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 85మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, 98.10శాతం విద్యార్థులు నీట్ యుజి పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

**నీట్ పరీక్షకు పటిష్ట భద్రత : కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** నగరంలోని ఆదివారం జరిగిన నీట్ యూజీ-2025 పరీక్షకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా అన్నారు. నగరంలో రాయలసీమ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ కళాశాల



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ఫర్ మెన్, సిల్వర్జూబ్లీ కళాశాల, కర్నూలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన నీట్ పరీక్ష కేంద్రాలను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. 200లకుపైగా పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. పోలీసులు తనిఖీలు నిర్వహించి అభ్యర్థులను లోపలికి అనుమతించారన్నారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామన్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయన్నారు. ఈయన వెంట కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, సిఐలు వున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నీట్-2025 పరీక్షలు

(మొదటి పేజి తరువాయి)

సాయంత్రం 5గంటల వరకు కొనసాగిం ది. అయితే విద్యార్థులను 11గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. లోపలికి అను మతించే క్రమంలో విద్యార్థినీ విద్యార్థులను పరిశీలించారు. జిల్లాలో మొత్తం 4పరీక్షా కేంద్రాల్లో 1,176మంది విద్యార్థులకు హాజరుకావాల్సి ఉండగా ఇందులో 1,144మంది హాజరు కాగా 32 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో 360మంది విద్యార్థులకు గాను 351, బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల హైస్కూల్ కేంద్రంలో 216మంది విద్యార్థులకు 211మంది, టెక్కె ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 360మంది విద్యార్థులకు 351 మంది,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరీక్షా కేంద్రంలో 240మంది విద్యార్థులకు గాను 231 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.

**నీట్ పరీక్షకు పటిష్ట బందోబస్తు :** నంద్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నీట్ పరీక్ష పటిష్ట బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది.


భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏఎస్పీ

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మందా జావళి ఆల్ఫోన్స్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక సిఐ లేదా ఎస్సై స్థాయి అధికారిని నియమించడం జరిగిందన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

- **శంకుస్థాపన చేసిన పాల్గొన్న మంత్రి బిసి దంపతులు**
- **రూ.6 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు**
- **ఆలయ నిర్మాణానికి 6 సెంట్ల స్థలం విరాళంగా అందజేసిన బిసి.ఇందిరమ్మ**

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలో గల పురాతన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పునఃనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమ పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చర నడుమ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మ పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాల నిర్మాణంతోనే అత్యాధ్మిక భక్తిభావం పెరుగుతుందని అన్నారు. 6కోట్ల వ్యయంతో చేపట్టిన ఆలయ పునఃనిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో శ్రీవాణి ట్రస్ట్ ద్వార దాతల నుంచి 27.50లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ సేకరించి 1.85కోట్లతో ఆలయ పునఃనిర్మాణ ఆలయ గర్భాలయం అంతర మండపంతో నిర్మించతలచినప్పటికీ సకాలంలో నిర్మాణానికి నోచుకోక నిధులు నిలిచిపోయాయని దీంతో రాజకీయాలకు అతీతంగా ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నా సదుద్దేశంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఆలయ పునఃనిర్మాణ విషయంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ్నారాయణ రెడ్డిని సంప్రదించి ఆయన సహకారంతో మళ్లీ నిధులు విడుదల చేయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో ఆలయ ముఖ మండపం మూడు అంతస్థుల రాజగోపురం, గ్రానైట్ ఫ్లోరింగ్ దేవాదాయశాఖ 3.10 కోట్లు కేటాయించగా అందులో 31లక్షలు రెండవదశ నిర్మాణంలో ప్రహరీగోడ నిర్మాణానికి దేవాదాయశాఖా మరో 3.10కోట్లు పరిపాలన ఆమోదం తెలపగా అందుకు సంబంధించి మరో 31లక్షలు మ్యాచింగ్ గ్రాంట్ మొత్తం 62లక్షలు తన సొంత నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తన సతీమణి బి.సి ఇందిరమ్మ ఆలయ నిర్మాణానికి స్థలం కోసం 50లక్షలు తన సొంత నిధులు వెచ్చించి 6సెంట్ల స్థలం కొనుగోలు చేసి ఆలయానికి విరాళం అందజేయడం జరిగిందన్నారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా జరిగే చూసి పట్టణ ప్రజలకు శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనభాగ్యాన్ని కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కఠోర శ్రమ చేస్తే దేనినైనా సాధించగలం

(మొదటి పేజి తరువాయి)

పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భగీరథ మహర్షి జయంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. భగీరథ మహర్షిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని తెలిపారు. అలాగే వెనుకబడిన తరగతుల వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు చేపడుతున్న కార్యచరణను పూర్తి స్థాయి ఫలాలు వారికి అందేలా నిరంతరం కృషి చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన తరగతులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బిసిలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ, డైరెక్టర్ విజయ కుమార్, సగర సంఘం అధ్యక్షులు సత్యన్న, సొసైటీ కన్వీనర్ దూదేకొండ కుమార్, సగర సంఘం ప్రెసిడెంట్ గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ యోగానంద గరుడ విమాన వాహనంలో విహరించిన శ్రీ జ్వాలా నరసింహుడు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో వైశాఖ మాస నరసింహ జయంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం ఉత్సవమూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను యోగానంద విమాన వాహనంలో ఆశీనులను చేసి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి శ్రీ హనుమంత వాహనంలో శ్రీ జ్వాల నరసింహ స్వామి కొలువుతీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# దివి నుంచి గంగను భువికి తెచ్చిన మహనీయుడు శ్రీభగీరథ మహర్షి

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :**

నంద్యాల పట్టణంలోని టెక్కె నాగులకట్ట దగ్గర ఉన్న శ్రీ భగీరథ మహర్షి జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్లు పూల మాలలు వేశారు. అలాగే పట్టణంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బిసి వెల్ఫేర్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలలో కూడా పాల్గొన్నారు. ఈసందర్భం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

గా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భగీరథుడు వారి తల్లిదండ్రుల స్వర్గప్రాప్తి కోసం దివి నుంచి గంగను భువికిగి వచ్చేలా చేశారని ఆ మహాప్రయత్నం చేసి జలంను భూమిపై తెచ్చిన మహనీయుడిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఓబులేసు, జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పపరి సురేష్కుమార్, సగర సంఘం నాయకులు శివయ్య, బాలరాజు, బాలాజీ, చిన్నయ్యలు పాల్గొన్నారు. అనంతరం బెల్లం పానీయంను పంపిణీ చేశారు.


విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ యువ నాయకులు ఫయాజ్

# ఘనంగా శ్రీభగీరథ మహర్షి జయంతి వేడుకలు



భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్న ఉప్పర కులస్థులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో శ్రీభగీరథ మహర్షి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉప్పర సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ముందుగా మహర్షి స్వాములవారికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు ఉప్పర ఈరన్న, మానస మెడికల్‌షాప్ కృష్ణ మాట్లాడుతూ ఉప్పర కులస్థులు శ్రీరామ వంశస్థుడైనటువంటి భగీరథ మహర్షి చరిత్ర కలిగినవారు అన్నారు. ఉప్పరలను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే బిసి-డి నుండి బిసి-ఎ కేటగిరీగా మార్చాలని ఉప్పల కులస్థులకు రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు చదువుకొని ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఉప్పర కులస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వీరేష్, లక్ష్మన్న, శివ, బసవరాజు, చిన్నఉసేని, వీరేష్ పాల్గొన్నారు.

# భగవద్గీత అంటే మంచి మార్గంలో జీవించడం - డాక్టర్ శంకర్ శర్మ



డాక్టర్ శంకర్ శర్మను సన్మానించిన దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** భగవద్గీత అంటే మంచి మార్గంలో జీవించడం అని డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. చిన్మయమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం 18వ చిన్మయ బాలల వేసవి సంస్కార సాధన శిబిరాన్ని కర్నూలుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల్లో ఆధ్యాత్మిక ప్రవృత్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న చిన్మయ మిషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. సనాతన ధర్మం ఒక మతానికి, వర్గానికి చెందినది కాదని అందరు ఆచరించాల్సిన మంచి మార్గాన్ని సూచించేది సనాతన ధర్మం అని తెలిపారు. భగవద్గీతను చదవడం వల్ల పర్యావరణానికి, తోటి మానవులకు కీడు చేయకుండ ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన చిన్నారులను డాక్టర్ శంకర్ శర్మ ఆశీర్వదించారు. అంతకుముందు డాక్టర్ శంకర్ శర్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుప్రేమానంద సరస్వతి పాల్గొన్నారు.

# గర్జలింగేశ్వరస్వామి సన్నిధిలో ఒక్కటైన పెళ్లి జంటలు





**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో గర్జలింగేశ్వరస్వామి మహోత్సవాల్లో 55జంటలు ఒక్కట య్యాయి. ఆదివారం గ్రామంలో కొలువు దీరిన గర్జలింగేశ్వరస్వామి, అయ్యమ్మ దేవాలయాలను విద్యుత్ దీపాలతో, బంగారు ఆభరణాలతో అలంకరించి ముస్తాబు చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు వేద పండితుల మంత్రోశ్చరణాల మధ్య జరిగిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి, మాజీ ఎమ్మెల్యేలు మీనాక్షి నాయుడు, సాయిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గర్జలింగేశ్వర స్వామి 5వ ఖండార మహోత్సవాల్లో ఒక్కటైన జంటలకు వారు ఆశీర్వాదించారు. ఈ ఉత్సవాల్లో స్వామి వారి పల్లకీ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, బుద్దారెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, మద్దికెర రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి ఫరూక్



గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి ఫరూక్, తదితరులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ కాంట్రాక్టర్, సాగునీటి సంఘం నేత మండ్ల గుర్రప్ప నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండ్ల గుర్రప్ప మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గుర్రప్ప టీడీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని అన్నారు. పార్టీలో చక్కటి గుర్తింపు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, డిస్ట్రిబ్యూటర్స్ కమిటి ఛైర్మెన్ చాబోలు ఇలియాస్, తులసీశ్వర్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ హరిబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పాల్గొనడం జరిగింది. కోసిగి మండల అధ్యక్షుడు అయిన లవకుశ ఈరన్న, వాలంటీరు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ వారి చెల్లెల వివాహానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కొత్తజంట సుఖసంతో షాల తో ఉండాలని దీవించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి, మురళీరెడ్డికి శాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. వైకాపా నాయకులు శ్రీనివాసరెడ్డి, బెట్టన్నగౌడు, బుల్లి నరసింహులు, కందుకూరు తాయన్న పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్ల లో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మంచి నీళ్ల ట్యాంక్‌ను శుభ్రం చేసిన గ్రామస్థులు..

**పలుమార్లు విన్నవించినా పట్టించుకోని పంచాయతి అధికారులు..**



**హొలహర్వి, మేజర్ న్యూస్ :** హొలహర్వి మండలంలోని బాపురం గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంక్ చాలా రోజులుగా బురదచేరి,పాచు పట్టి నీళ్లు మురికిమయం అ య్యాయి.పలుమార్లు పంచాయతీ సిబ్బంది కి గ్రామస్థులు విన్నవించినా నీటి ట్యాంక్ ను శుభ్ర పరచకుండా అలాగే నీటిని పంపిణీ చేయడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడ్డారు.దీంతో ఆదివారం గ్రామస్థులు అందరూ కలిసి తామే మంచినీటి ట్యాంక్ ను శుభ్రపరచడానికి పూనుకున్నారు.యువకులు అందరూ కలిసి ట్యాంక్ ను శుభ్రపరచి గ్రామస్థులచే మన్ననలు పొందారు.ట్యాంక్ లో పేరుకుపోయిన బురద మట్టిని, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేశారు

# ఎల్లార్తి దర్గాలో భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం



భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని ఎల్లార్తి గ్రామంలో కొలువైన ప్రసిద్ధ హజరత్ శేక్షావలి, షాషావలి తాతల దర్గాలో తాతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తుల కోసం దర్గా కాంట్రాక్టర్ షాఫీర్‌ఖాన్ నిత్యా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భక్తులు మండలం నుండి కాకుండా ఆంధ్రా,తెలంగాణా,కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రతి గురువారం,అమావాస్యలతో పాటు రోజు భక్తులు వస్తుంటారు.తాతలకు ప్రత్యేకంగా పూజలు చెయించి దైవదర్శనం చేసుకుంటారు.వచ్చిన భక్తుల కోసం కాంట్రాక్టర్ అన్నప్రసాదం అందిస్తున్నారు.ప్రసాదంను స్వీకరించిన భక్తులు కాంట్రాక్టర్‌కు ధన్యావాదాలు తెలుపుతున్నారు.

# అరికెర వివాహ వేడుకలో ఎమ్మెల్యే విరుపాక్షి..



**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలోని అరికెర గ్రామానికి చెందిన వైసీపీ నాయ కుడు వెంకటేష్ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆదివారం అరికెర, వెంకటాపురం గ్రామాల్లో వైసిపి నాయకుల వివాహ వేడుకల్లో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజధాని పునర్నిర్మాణం పేరుతో కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుంటుందని అన్నారు.వేలకోట్లు రాజధాని నిర్మాణం పేరుతో నిధులు మళ్లించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా ఉన్నారని ఉన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటేష్,వీరేష్, భాస్కర్,గోపాల్,తిక్కన్న,బాబు లు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొన్న డీసీఎం-తప్పిన ప్రమాదం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** డివైడర్‌ను ఢీకొని డిసిఎం వాహనం బోల్తా పడిన సంఘటన ఓర్వకల్లు మండల పరిధిలోని జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్ నుండి బేతంచెర్లకు వెళ్తున్న కూల్‌డ్రింక్ లోడుతో టీజీ 32టి0553 నెంబరు గల డిసిఎం వాహనం తిప్పాయపల్లె క్రాస్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. కానీ ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. వాహనం డ్రైవర్ కురుమూర్తి స్వల్ప గాయాలయ్యాయని ట్రాఫిక్ జామ్ కాకుండ వాహనాలను దారి మళ్లించారు. ఈ ఘటనలో డిసిఎం బాగా దెబ్బతినిందని తెలిపారు.

# శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంలో మంత్రి



స్వామి వారిని దర్శించుకుంటున్న మంత్రి బి.సి



**సంజామల మేజర్,న్యూస్ః** పేరుసోమల శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధారణ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ఈ దేవాలయంలో ఫ్లోరింగ్ దెబ్బతినడంతోపాటు దేవాలయ విమానాల నిర్మాణం ఆలయం చుట్టూ ప్రాకారం మరియు ధ్వజస్థంభం శిధిలావస్థకు చేరుకున్న పరిస్థితి ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ఆయా నిర్మాణాలకు పునఃరుద్ధరించాలని నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో ఆలయంలో ఫ్లోరింగ్ విమానాల నిర్మాణం ప్రకారం ధ్వజస్థంభం పనుల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నుంచి 2.21కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నేడు మంత్రిగా ఉన్న వేళ ఈ దేవాలయ పునరుద్ధరణ పనులు నా చేతులమీదుగా జరుతుండటం అంతా ఆ భగవత్ సంకల్పమేన న్నారు. నేడు చేపట్టిన ఈ పనులకు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయ డం జరుగుతుందన్నారు.

**పేరుసోముల కోనేరు అభివృద్ధికి సహకరిస్తా :** పేరుసోముల గ్రామం లో ఉన్నటువంటి పురాతన శివాల యాన్ని ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. వర్షం వస్తే గోడల నుండి నీరు కారుతుందని శివాలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నో దశాబ్దాల కాలంనాటి కోనేరు నేడు మట్టితో పూడిపోయి ఉండటాన్ని గ్రామస్థులు మంత్రి దృష్టికి తెలియజేయగా మంత్రి పరిశీలించారు. దేవాదాయశాఖా అధికా రులతో మాట్లాడి కోనేరు అభివృద్ధికి కూడా సహకరిస్తాన్నని మంత్రి బి.సి తెలిపారు.

**పరదేశి "లాలమ్మ"ను ఘనంగా సత్కరించిన మంత్రి వర్యులు**

పేరుసోముల శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో స్వీపర్‌గా పని చేస్తున్న లాలమ్మను శాల్వ కప్పి పూల దండ వేసి మంత్రి ఘనంగా సత్కరించారు. ఆలయ పునరుద్ధరణ పనులకు 70 సంవత్సరాలు పైబడిన లాలమ్మ 25వేలు ఇవ్వడం దాతలు అందరికీ ఎంతో ఆదర్శమని మంత్రి తన సంతోషాన్ని తెలియజేశారు.

## రైతులను ఉత్సాహపరిచేందుకు
# పోటీలు నిర్వహించడం అభినందనీయం

**– నందికోట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** రైతులను ఉత్సాహపరి చేందుకు వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో శ్రీదేవి సహిత, భూదేవి సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి తిరునాల సందర్భంగా వృషభాలకు ఆరుపళ్ల విభాగం పాలరాతి బండలాగుడు పోటీలు ఆదివారం గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు టిడిపి నాయకులు గౌరు వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ పోటీల్లో 9జతల వృషభాలు పాల్గొన్నాయి. అనంతపురం జిల్లా అక్కం పల్లి గ్రామానికి చెందిన కోనే పల్ల ఇంద్రారెడ్డి వృషభాలు 4800అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి రూ.50వేలు, కర్నూలు జిల్లా రేమట గ్రామానికి చెందిన చిన్న గిడ్డయ్య నాయుడు వృషభాలు 4706 అడుగుల దూరాన్ని లాగి రెండో బహుమతి రూ.40వేలు, గురునాథ్ కొత్తపేట షేక్ మైమున్న మ ల్యాల ఉమ్మడి జత 4609అడుగుల దూరాన్ని లాగి మూడో బహుమతి రూ.30వేలు, పెద్దకొట్టాలకు చెందిన గోరెడ్డి కేశవరెడ్డి వృషభాలు 4500 అడుగుల దూరాన్ని లాగి నాల్గో బహుమతి రూ.20వేలు, వి వెంకటేశ్వరరావు, చంద్రకల్ వృషభాలు ఐదవ స్థానంలో నిలిచి రూ.10వేలు, డాక్టర్ రషీద్ జక్కిలేరు వారాది రామ్ చరణ్ గొల్లపల్లి వృషభాలు ఆరవ స్థానంలో నిలిచి రూ.6వేలు గెలుచుకున్నాయి. గెలుపొందిన వృషభాల యజమానులకు దాతల చేతుల మీదుగా నాయకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు గుట్టపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, పల్లె నాగేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, కృష్ణయ్య చౌదరి, మణి మోహన్‌రెడ్డి, దీబగుంట్ల నాగేశ్వర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు సర్కార్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న గౌరు వెంకటరెడ్డి

## పార్టీ బలోపేతానికి, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా – అంజాద్ అలీ

**– వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అంజాద్ అలి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, మైనార్టీల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా సైనికుడిలా పనిచేస్తు మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి వన్యతెచ్చేలా అవిశ్రాంత కృషి చేస్తానని మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజాద్ అలి అన్నారు. ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన మాజి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం మాజి శాసన సభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డికి అంజాద్ అలి ప్రత్యేక కృతజ్ఞతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో తాను చేసిన సేవలకు గుర్తించి సముచిత స్థానం ఇచ్చిన జగన్, శిల్పాకు రుణపడి ఉంటానని, తనపై నమ్మకంతో మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం హర్షనీయమని, పార్టీని నమ్ముకొని పార్టీకోసం పనిచేసే ప్రతి ఒక్కరికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తు ఆ పదవికి వన్యతేవడమే కాకుండా మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మైనార్టీల సమస్యలపై స్పందిస్తు మైనార్టీల వ్యతిరేక కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టి మైనార్టీలకు న్యాయం జరిగేలా పోరాడుతానని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకర్తలతో మమేకమై పార్టీని మరింత విస్తరింపజేస్తానని అన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సి ఇసాక్‌బాష, ఎస్విమోహన్ రెడ్డి, మాజి ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్ బాష, నా శ్రేయోభిలాషి మాజి ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్,పార్టీ పెద్దలకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.



మాజి ఎమ్మెల్యే శిల్పాకు కృతజ్ఞతలు తెలుపుతున్న అంజాద్ అలి

## ఆవోపా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు పంపిణీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఆవోపా ఆధ్వర్యంలో రూ.60 వేలు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సముద్రాల మధుసుధన్ రావు మాట్లాడుతూ ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు 2 వేలు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7వ తేదీ వాసవి జయంతి సందర్భంగా రెండు చలివేంద్రాలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు మెరిట్ అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గోపాలకృష్ణ, కార్యదర్శి పెసల జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.




రుణాలు అందజేస్తున్న ఆవోపా అధ్యక్షులు

## లక్ష్మీరాజేశ్వరమ్మకు పదవీ విరమణ సన్మానం




లక్ష్మీరాజేశ్వరమ్మ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని గోవిందపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చే సి పదవీ విరమణ పొందిన లక్ష్మీరాజేశ్వరమ్మకు సన్మాన కార్యక్రమంను నంద్యాల పట్టణంలోని సహకార సంఘం కమ్యునిటీ హాల్‌లో బిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిటిఎఫ్ అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ రాజేశ్వరమ్మ 42 సంవత్సరాలుగి వివిధ పాఠశాలల్లో సేవలు అందించారని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆమె సేవలు అభినందనీయమని అన్నారు. పలువురు అధికారులు, ఉపాధ్యాయులు రాజేశ్వరమ్మ, సుబ్బారావు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణా తరగతులు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** డిఎస్సీ రాస్తున్న ఉర్దూ మీడియం అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనార్టిస్, మైనార్టి సంక్షేమ శాఖ తరపున జోయ ఉర్దూ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు మే 5 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులకు ఉచిత మెటీరియల్స్ పంపిణీకి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రెహమాన్ మాట్లాడుతూ ములాన్‌పేట ఉర్దూ పాఠశాలలో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9059590071 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు ఏర్పాటు



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఉన్నందున పంచాయతీ నిధులతో బోరు వేయించినట్లు సర్పంచ్ సీతారామిరెడ్డి తెలిపారు. ఆదివారం సర్పంచ్ మాట్లాడుతూ, తాగునీటి సమస్య అధికంగా ఉండడంతో తాగునీటి బోరు వేయించడంతో సమస్య పరిష్కారమైందన్నారు. గ్రామంలో బోరు వేయించినందుకు కాలనీవాసులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిట్టి నరసయ్య, పరమేష్, హనుమంతు, సూరి, రూబేన బజారి నరసింహులు, ఈరన్న, పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం | 05 మే 2025

# పట్టుదలకు ప్రతిరూపం శ్రీ భగీరథ మహర్షి - బి.సి జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** భగీరథ మహర్షి పట్టుదలకు ప్రతిరూపమని తన కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకొచ్చిన మహనీయుడని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారంనాడు బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సర్కిల్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పూజలు నిర్వహించారు. వారికి బనగానపల్లె తగర (ఉప్పర) సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనస్వాగతం పలికారు. మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగరుల కులదైవమైన శ్రీ భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా జరపాలని ప్రకటించిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా భగీరథ మహర్షికి అధికారికంగా పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. తగర కులస్థులందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని సూచించారు. భగీరథ ప్రయత్నం అనే మాత కూడా పట్టువదలని సంకల్పంతో అనుకున్నది


భగీరథ మహర్షి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

సాధించిన భగీరథ మర్షివలనే వచ్చిందని అన్నారు. శ్రీ భగీరథ మహర్షి తన ముత్తాతలకు స్వర్గప్రాప్తి కల్పించేందుకు శివుని గురించి తపస్సు చేయగా పరమశివుడు గంగాదేవిని తన జఠధుతంతో బంధించి భగీరథుని ప్రార్ధనతో ఒక పాయను నేలపైకి వదిలాడని తెలిపారు. మంత్రి బి.సికి తగర సంఘం సభ్యులు భగీరథ మహర్షి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తగర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ భీమా.. కార్యకర్తలకు ధీమా

**-టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం**
**-మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**
**-పాండవగల్లు రోడ్డు ప్రమాద మృతుల కుటుంబానికి ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల చొప్పున భీమా సాయం అందజేత**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'కేవలం రూ. 100 సభ్యత్వ రుసుముతో రూ.5లక్షల ప్రమాద భీమా కల్పిస్తున్నాం. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎంతో భరోసానిస్తున్నది' అని ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన నివాసంలో ఆదోని మండలం కుప్పగల్లు గ్రామానికి చెందిన ప్రజలు, కార్యకర్తలు మీనాక్షినాయుడుని అదేవిధంగా టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతినాయుడుని కలిశారు. రెండు నెలల క్రితం పాండవగల్లు దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కుప్పగల్లు గ్రామానికి చెందిన పూజారి ఈరన్న, పూజారి ఆదిలక్ష్మి అనే దంపతులు దుర్మరణం చెందారు. వీరికి టీడీపీ సభ్యత్వం ఉన్నందున మీనాక్షినాయుడు చొరవ తీసుకుని వీరి సభ్యత్వ వివరాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే రోడ్డు ప్రమాదంలో మరణించిన దంపతులకు


ప్రమాద మృతుల కుటుంబాలకు టీడీపీ బీమా సాయం అందజేస్తున్న మీనాక్షినాయుడు

పరిహారం అందింది. ఆదివారం ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఇద్దరికీ కలిపి మొత్తం రూ. 10లక్షలను మృతుల కుటుంబానికి మీనాక్షినాయుడు అందజేశారు. ఈ సందర్భంగా కుప్పగల్లు గ్రామస్తులు మీనాక్షినాయుడుకు, ఉమాపతి నాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నవారిలో దురదృష్టవశాత్తూ ఎవ్వరైనా చనిపోతే.. అతడి కుటుంబానికి టీడీపీ పార్టీ రూ.5లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుంటున్నదని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్పష్టం చేశారు.

### కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నేతలతో

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టెలీకాన్ఫరెన్స్

**అవుకుమేజర్,న్యూస్ః**

అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతమైనంది అమరావతి ఆవశ్యకతను వివరించేందుకే ప్రధాని చేతులమీదుగా పనులు పునఃప్రారంభించాం అమరావతి ఒక నగరం కాదు ఒక శక్తిగా మారుతుందని ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయి. రాష్ట్రాభివృద్ధి రేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ప్రధాని చేసిన వాఖ్యలు భవిష్యత్తు రాజధానిని ఆవిష్కరించాయి. నిన్నటి సభతో అమరావతి రాజధానికి ప్రధానమంత్రికి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. దేశానికి అమరావతి రోల్ మోడల్గా రూపొందుతుందని ప్రధాని అనడం రాష్ట్రానికి గర్వకారణం ప్రధాని మోదీ ప్రసంగం ప్రజల పట్ల ఉన్న అభిమానానికి రాష్ట్ర అభివృద్ధిపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. మంత్రులు నేతలకు అప్పటించిన పనులను బాధ్యతగా వ్యవహరించి బ్రహ్మాండంగా పనిచేశారు. లక్షల మంది ప్రజలు పోటెత్తిన ఎక్కడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నాం అన్ని ప్రాంతాల ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా పాజిటివ్ ధృక్పధంతో కార్యక్రమం జరిగింది. సభ నిర్వహణకు సమస్థ ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసింది. రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమంపై అన్ని వర్గాల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని అభిప్రాయ పడిన మంత్రులు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను పంచుకున్న మంత్రులు పార్ధసారధి , సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, నారాయణ, మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు కూడా జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇక అంతా మీ చేతుల్లోనే ఉన్నట్లు మంత్రి నారాయణకు లక్ష్యాన్ని నిర్దేశించిన సి.ఎం చంద్రబాబు లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

# మహిళ మెడలో చైన్ ను లాక్కెళ్ళిన చైన్ స్నాచర్

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలోని సీతారాం నగర్ ఎస్బిఐ కాలనీ వద్ద ఓ మహిళ మెడలో ఉన్న చైన్ను దొంగ లాక్కెళ్ళిన సంఘటన ఆదివారంచోటుచేసుకుంది. నాలుగో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .ఆదివారం సాయంత్రం 7:40 గంటలకు గ్రేసీ మైకేల్ అనే వృద్ధ మహిళ సీతారాం నగర్ పంప్ హౌస్ వద్ద ఉన్న మసీదు వద్ద వాకింగ్ చేస్తుండగా ఒక యువకుడు మాస్కు పెట్టుకుని,, కళ్ళ అద్దాలు ధరించి తెలుపు నలుపు చెక్స్ గల షర్టు వేసుకొని నడుచుకుంటూ వచ్చి సదరు వృద్ధురాలితో రైల్వే స్టేషన్ కు దారి ఎటు అని అడిగాడు.వృద్ధురాలు దారిని చెబుతుండగా అకస్మాత్తుగా ఆమె గొంతులో ఉన్న బంగారు చైన్ ని లాగి పారిపోయినాడు. వృద్ధురాలు ప్రతిఘటించి ముఖంపై ఉన్న మాస్కును లాగిందని, మెడలోని చైన్ సగం బాధితురాలు గట్టిగా పట్టుకున్నందున సగం చైనూ స్నాచర్ లాక్కొని రైల్వే స్టేషన్ వైపు పరిగెత్తాడని బాధితురాలు తెలిపిందని అన్నారు. విషయం తెలుసుకున్న నాల్గవ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితురాలు చెప్పిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. చైన్స్నేచర్ కోసం పట్టుకోవడానికి ప్రయత్నాలు చేశారు.దొంగ దొరకపోవడంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# మహానంది దేవస్థానం చైర్మెన్‌గా చంద్రమౌళీశ్వర్ రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది దేవస్థానం పాలక మండలి చైర్మెన్‌గా మసీదుపరం గ్రామానికి చెందిన నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఎంపికైనట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆదివారం వారు తెలిపిన వివరాల మేరకు శనివారం ఆత్మకూరు పట్టణంలో కార్యకర్తల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాలకమండలిని నియమించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పాలకమండలి చైర్మెన్ పదవిని చంద్రమౌళీశ్వర్ రెడ్డికి కేటాయించడం జరిగిందన్నారు. త్వరలోనే పాలకమండలిని ఎంపిక చేయడం జరుగుతుందని దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వుల అనంతరం పాలకమండలి కొలువుదీరుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో విడుదల అవుతుందని తెలిపారు.

# రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం 38వ వార్డు వైఎస్సార్ నగర్‌లో రత్నంశెట్టికి కేటాయించిన రేషన్ షాపును టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సరైన సమయంలో రేషన్ పంపిణీ చేయాలని తెలిపారు. వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుం డా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ బుగ్గరాముడు, మహేష్ బాబు, రత్నశెట్టి, ధనుంజయ్, దిలీప్, ఖాజా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు టీడీపీ నాయకుల ఆశీస్సులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గంలోని కల్లుదేవకుంట, సూగూరు, రచ్చుమర్రి, వెంకటాపురం, కోసిగి, దొడ్డి బెళగల్, తిప్పలదొడ్డి గ్రామాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తల వివాహాలకు టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండలు తగ్గాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎండలు తగ్గి చల్లదనం రావాలని కోరుతూ మరి పల్లకి చెందిన సామాజిక కార్యకర్త అబ్దుల్ గఫార్ ఆటో ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం ఆళ్లగడ్డ మండలంలోని వివిధ గ్రామాల తిరుగుతూ ప్రచారం కొనసాగించారు. వరుణ దేవుడు కరుణించి ఎండలు తగ్గితే వాతావరణం చల్లగా ఉంటుందని అన్నారు.




# ఘనంగా గంగాదేవికి వార్షిక పుష్కరోత్సవం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో రుద్రగుంగం పుష్కరిణిలో శ్రీ గంగాదేవి వార్షిక పుష్కరోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంత శర్మ, శాంతారామ్‌భట్‌ల వేదమంత్రాలతో రాజగోపురం వద్ద అమ్మవారికి స్వాగత పూజలను నిర్వహించారు. అనంతరం ఉత్సవంగా అమ్మవారిని ఆలయంలోని రుద్రగుంగం పుష్కరిణిలోని పంచలింగాల మండపంలో కొలువుదీర్చారు. అనంతరం వేద పండితుల వేదమంత్రాలతో ఆలయ ఏఈఓ ఎర్రమల మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డిలచే గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించి అమ్మవారికి ఆవాహన


రుద్రగుండం పుష్కరిణిలో అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

పూజలను చేశారు. పంచామృతాభిషేకాలు, వివిధ చూర్ణాలతో అభిషేకాలు నిర్వహించారు. వార్షిక పుష్కరోత్సవ వేడుక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది భక్తులు పుష్కరిణిలో పుణ్య


రాజగోపురం వద్ద అమ్మవారికి స్వాగత పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

స్నానాలు ఆచరించారు. వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ గంగాదేవి అమ్మవారు భక్తులు పాపలను తొలగించుకునేందుకు పుష్కరిణిలలో స్నానాలు ఆచరించి వదిలిన పాపాలను తన నుంచి తొలగించుకునేందుకు మహానంది క్షేత్రంలోని రుద్రగుండం పుష్కరిణి పుణ్యస్నానం ఆచరించిన పరమ పుణ్యదినమని పురాణాల్లో చెప్పబడిందన్నారు. పురాణాల ప్రకారం వార్షిక పుష్కరోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

## శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిపై చర్యలు తీసుకోండి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రముఖ సామాజిక కార్యకర్త బీరువాల భాష అన్నారు. పట్టణంలోని ఎంవి నగర్లో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజా సేవలో ఉంటూ కుల మతాలకు అతీతంగా అనాధలు ఎవరైనా చనిపోయిన వాళ్ళ మత ఆచారాల ప్రకారం అంత్యక్రియలను నిర్వహిస్తూ సామాజికంగా ఏవైనా సమస్యలు వస్తే ప్రజా సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలను ఐక్యం చేసుకొని ఆ సమస్యపై పోరాటం చేసే నాపై, నా కుటుంబం పై, నా ఆస్తులపై దాడులు జరుగుతుండడం తనను ఎంతో కలిచి వేస్తున్నాయని బీరువాల భాష ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని నెలల క్రితం తమ కుటుంబం పై దాడి చేయడమే కాకుండా ఇంట్లోకి దూరి విలువైన వస్తు సామాగ్రిని దొంగలించిన వారిపై అప్పటి పోలీసులు కేసు నమోదు చేసిన ఇప్పటికీ తన ఇంటిలో దొంగతనం జరిగిన వస్తువులు తనకు ఇప్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 23వ తేదీన సామాజిక అంశంపై కుల సంఘాలు, మత సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో ఐక్యంగా కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంలో తనను మానసికంగా కృంగదీయాలని తనకు చెందిన ఒక కారును కాల్చి వేసారన్నారు. త్వరలోనే తన కుటుంబ సభ్యులు తన అభిమానులతో కలిసి ఎమ్మెల్యే అఖిల ప్రియకు వినతిపత్రం అందిస్తామని అన్నారు. అఖిల భారత రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమ్మడాల రమణ, పల్లె శేఖర్, నూరు భాష, బైజాన్, షాషావలి, అబ్దుల్ ఖాదర్, బీరువాల భాష యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రాయితీపై పశుదాన



పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** రాయితీపై పశుదాన అందిస్తామని ఆదివారం మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరులకు రాయితీపై 50కేజీల పశుదాన రూ. 555/-లకు అందిస్తుందని దీనిని మండలంలోని రైతులు,పశుయజమానులు సద్వినియోగం చేసుకువాలని అయన సూచించారు. మండలానికి మొదటి విడత పదిమెట్రిక్ టన్నుల పశుదాన ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. రైతులు,పశు యజమానులకు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు రూ.555/-కే 50కేజీల పశు దాన మొదటి విడతగా అందిస్తామని అందుకు రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకువాలని సూచించారు.సంబంధిత సమాచారం కోసం మండల పశు వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు.

## బాలిక ఆత్మహత్య



మృతి చెందిన మమత

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని సత్యనగరం గ్రామానికి చెందిన మమత (16) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. మమతకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో పేడరంగు త్రాగి ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని పంచనామ నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బనగానపల్లె పోలీసులు తెలిపారు.

## 7న ఆళ్లగడ్డలో ఉచిత వైద్య శిబిరం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని స్వాంతన చిన్న పిల్లల వైద్యశాలలో ఈనెల 7న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. కర్నూలు నగరానికి చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ నిపుణులు డాక్టర్ ఎన్ జే సాయి సుజిత్ రెడ్డి ఆళ్లగడ్డ స్వాంతన మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో 7న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్యాస్ కు సంబంధించిన పేగు క్యాన్సర్, లివర్ క్యాన్సర్, కడుపులో నొప్పి అల్సర్, గాల్ బ్లాడర్ రాళ్లు, హెర్నియా సమస్యలు, మలంలో రక్తం పడడం, రక్తపు వాంతులు, ఊబకాయం, పాంక్రియాస్ వాపు, లివర్ ఫెరోసిస్ తదితర వాటికి సంబంధించి వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 5వ వార్డులో జటిలమవుతున్న త్రాగునీటి సమస్య



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని 5వ వార్డులో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాలనీలో దాదాపు ఐదారు వందల మంది నివసిస్తున్నారు. వారంలో ప్రతి శనివారం రోజున రాత్రి 7 గంటల సమయంలో తమ కాలనీకి త్రాగునీరు సరఫరా చేయడం వల్ల కొంత మందికి నీళ్లు దొరకితే మరి కొందరికి నీరు దొరకడం లేదం టున్నారు.దీంతోవార్డులో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉంద న్నారు.త్రాగునీటి సమస్యపై సర్పంచ్, పంచాయతీ కార్యద ర్శి, ఎంపిడిఓ, మండల ఆర్ డబ్ల్యూఎస్. ఎ.ఈ దృష్టికి తీసుకెళ్లిన ఏఒక్కరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొందరు వ్యక్తులు కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాల క్యూరింగ్ కోసం త్రాగునీటిని మళ్ళిస్తున్నందున కొందరికి అస్సలు నీరుదొరకకఅనేక అవస్థలు గురవుతున్నారు. అదే విధంగా వారం రోజుల వరకు త్రాగునీటి బిందెలో నులు పురుగులు ఉంటున్నాయని అంటున్నారు. అలాగే తాగునీటి పైపులైన్లు మురుగు కాలువలో ఉన్నందున రంధ్రాల్లోకి మురుగు నీరు చేరి విషజ్వరాలు బారిన పడుతున్నారు. ఓహెచ్ ఆర్ ట్యాంకు చుట్టూ పారిశుధ్యం పూర్తిగా లోపించిందన ఏ అధికారి కాని ఎంపిటిసి. వార్డు మెంబరుకూడా పట్టించుకోన్న పాపను పోలేదని కాలని వాసులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీవిద్య జోక్యం కల్పించుకొని ఓహెచ్ఆర్ ట్యాంకు చుట్టూ ఉన్న పారిశుధ్యంపూర్తిగా తొలగించెట్లు చర్యలు తీసుకోవాలని. 5వ వార్డు కాలని వాసులకు రాత్రి కాకుండా పగలు పూట నీరు సరఫరా చేసే విధంగా మురుగు నీటిలో ఉన్న పైపులైన్లు తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులైన్లువేసి అందరికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఐదవ వార్డు కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

## కన్నుల పండుగగా రథోత్సవం

ః- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో కొలువైన శ్రీదేవి సహిత, భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి తిరునాల బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి నిర్వహించారు. నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, నన్నూరు విశ్వేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, తహశీల్దార్ విద్యాసాగర్‌లు స్వామి వారి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఆలయం మారుమోగిపోయింది. శనివారం ఉదయం నుంచే భక్తులు స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయకట్ల ఇళ్ల నుంచి స్వామి వారి దగ్గరికి తప్పట్లతో బయలు దేరారు. ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్ శర్మ ఆద్వర్యంలో రథంకు రథశాల వద్ద పూజలు అనంతరం పుణ్యహవచనం వ్రత సంప్రోక్షణ అభిషేకాలు నిర్వహించి రథ ప్రారంభ పూజ, వాస్తు పూజ శాంతి అష్ట బలి, కూష్మాంగబలిరథం పోసి, ఉత్సవమూర్తుల దేవతారాధన మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. గోవింద నామాలను జపిస్తూ భక్తులు రథం తాళ్లు పట్టుకుని లాగారు. భక్తులు కాయ, కర్పూరాలను సమర్పించి భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ఎస్ఐ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పల్లె నాగేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు, భక్తులు కృష్ణయ్య చౌదరి, రమణారెడ్డి, దీబగుంట్ల నాగేశ్వర్‌రెడ్డి, మణిమోహన్ రెడ్డి, మాదన్న, సుబ్బరాయుడు, నన్నూరు విజేయుడు,సర్కార్,శంసుద్దీన్,గ్రామస్తులు పాల్గొన్నారు.



రథోత్సవం లాగుతున్న భక్తులు

## విద్యార్థినిని అభినందించిన మంత్రి ఫరూక్



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల అయ్యలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం విద్యార్థిని సలీమా 10వ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి ఉర్దూ మీడియంలో స్టేట్ టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్ విద్యార్థిని సలీమాను సత్కరించఆరు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి నడవడికతో మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. జిల్లాకు, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉర్దూ డిఐ అస్మద్దిన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలమ్మ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కేశ ఖండన కార్యక్రమంలో బి.సి ఇందిరమ్మ

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామానికి చెందిన శ్రీమతి మారబోయిన వెంకట లక్ష్మి శ్రీ మారబోయిన గంగాధర్ పుత్రికలు మహన్విత, గంగా సాహిత్యల కేశ ఖండన కార్యక్రమం గంగమ్మ తల్లి సన్నిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ హాజరై మహన్విత, గంగా సాహిత్యల కేశ ఖండన మహోత్సవంలో పాల్గొని పిల్లలను దీవించారు.



## విద్యుత్ లైన్ల సమస్యలను పరిష్కరించాలని అధికారుల ఆదేశించిన మంత్రి బీసీ

**విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి బనగానపల్లె బీసీ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిశీలించిన మంత్రి**

**బనగానపల్లె మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణంలో శనివారం సాయంత్రం విద్యుత్ శాఖ అధికారులను వెంటపెట్టుకుని , పెట్రోల్ బంక్ సర్కిల్, బీసీ కాలనీ, ఎన్జీవో కాలనీ, కరీం బాగ్ తదితర వీధుల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కలియ తిరిగారు. 33 కెవి కరెంట్ లైన్ ఇళ్ల మధ్యలో, పొలాల పైన కరెంట్ పోల్స్ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈసందర్భంగా అధికారుల దృష్టికి మంత్రి తీసుకొచ్చారు.. గడిచిన ఎన్నికల ప్రచారములో ప్రజల ఎన్నోసార్లు తమ దృష్టికి తెలియజేశారని మంత్రి గుర్తు చేస్తూ...వారికి ఇచ్చిన మాట ప్రకారం సంపూర్ణంగా, ప్రణాళికబద్ధంగా ఇళ్లమీద, ఇళ్ల మధ్యలో ఉన్నటువంటి33 కెవి కరెంట్ పోల్స్ ను తొలగించి భవిష్యత్తులో ఇబ్బందులులేకుండాతగురీతిలో చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఇంటి మీద, ఇళ్ల మధ్యలో 33 కెవి కరెంటు పోల్స్ ఉండడం వలన మరొక ఫ్లోర్ నిర్మాణం చేసుకోలేకపోతున్నామని ప్రజలు ఆవేదన చెందినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు.ఈ సమస్యను పరిష్కరించిన పిదప ప్రజలు ఇంకొక ఫ్లోర్ నిర్మాణం చేసుకోవడానికి వీలు కలుగుతుందని మంత్రి తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వారికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని డీటెయిల్స్ రిపోర్టు రెడీ చేసుకుని సమర్పించాలని మంత్రి తెలియజేశారు.రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని బనగానపల్లె పట్టణంలో ఎన్ని కరెంటుపోల్స్‌అవసరం అవుతాయి, ఎన్ని పాడైపోయి ఉన్నాయో ఈనెల 20 తారీకు లోపు నివేదిక ఇవ్వాలని మంత్రి తెలియజేశారు. కావున ఈ రెండు ఫీడర్ లైన్ లను ఇక్కడి నుంచి తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా వేరే ప్రత్యామ్యాయం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.స్థానికంగా బనగానపల్లి సబ్‌స్టేషన్ దగ్గరలో రోడ్ వైన్డింగ్ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో హాస్పిటల్ లోపల నుంచి ఎల్ షేప్ లో ట్యాంక్ మీదుగా ఈ లైన్లు తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సూచించారు.. ఈ విషయంలో ఆర్ అండ్ బీ శాఖ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సమన్వయంతో ఈ సమస్యను పరిష్కరించుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పనిచేయడానికి అధికారుల కొరత వేధిస్తుందని విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు మంత్రి దృష్టికి తెలియజేశారు. ఎంతమంది అవసరమవుతారో తెలియజేస్తే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



అధికారులతో కలిసి పట్టణంలో పర్యటిస్తున్న మంత్రి బిసి

# నేలరాలిన మామిడి.. ఆందోళనలో రైతులు





ఆవేదన వ్యక్తం చేస్తున్న బాషా, కుటుంబ సభ్యులు



నేలరాలిన మామిడి కాయలు

## – తీవ్రంగా నష్టపోతున్న మామిడి రైతులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** రైతన్నపై ప్రకృతి కన్నెర్ర చేస్తూ విళయ తాండవం చేయడంతో రైతులం తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటలు గాలివానకు నేలరాలుతుండటంతో మామిడి రైతు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత వారం రోజులుగా ప్రకృతిలో మార్పుల వల్ల ప్రతి రోజు సాయంకాలం గాలివాన భీభత్సం సృష్టిస్తుండటంతో పంటను నమ్ముకుని జీవించే రైతు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాడు. లక్షల రూపాయలు వెచ్చించి మామిడి తోటలను కొనుగోలు చేసి మామిడి ఫల సహాయం చేతికొచ్చి విక్రయించుకునే సమయాల్లో గాలివాన దేవుళ్లు రైతన్నపై కన్నెర్ర చేస్తూ విళయ తాండవం సృష్టిస్తూ మామిడి ఫల సహాయాన్ని నేలరాలుస్తున్నారు. ఈ వారం రోజుల్లో రెండు టన్నుల మేరా మామిడి పండ్లు నేల రాలడంతో తీవ్రంగా నష్టపోయామని రైతు బాషా తెలిపారు. రూ. 2 లక్షలు రావాల్సిన ఆ పంటకు కేవలం రూ. 12 వేలు రావడంతో తీవ్రంగా నష్టపోతున్నామని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ. 5 లక్షలు దాకా వెచ్చించి తోటలు తీసుకున్నామని అసలు సైతం వచ్చేలా లేదని ప్రభుత్వం మాలాంటి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ పోషణ భారమైందని ప్రభుత్వం సహాయం అందించాలని వారు కోరుతున్నారు.

## నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక

- గౌరవాధ్యక్షులుగా డాక్టర్ రవికృష్ణ అధ్యక్షులుగా ఎం.పీ.వి. రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం
- దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తాం: డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవికృష్ణ,గౌరవ సల హాదారుగా వెదుర్ల రామచంద్రరావు,అధ్యక్షులుగా ఎం. పీ.వి. రమణయ్య,ప్రధాన కార్యదర్శిగా రామలింగం, కోశాధికారిగా రామకృష్ణ, సలహా మండలి సభ్యులుగా డాక్టర్ మధుసూదనరావు,ఏ.వి.ఆర్. ప్రసాద్,లాలి స్వామి, షేక్షావలి రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా హనీఫ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా సుబ్బారెడ్డి, వెంకటరావు, ఆవుకు రంగడు, రంగస్వామి సంయుక్త కార్యదర్శులుగా ఇంతి యాజ్,మధు కుమార్, వీరభరతుడు, మహిళా విభాగం కన్వీనర్‌గా కళ్యాణి, ఉద్యోగస్తుల విభాగం కన్వీనర్ గా రామ కిషోర్ వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా చలపతి,శ్రీనివాసులు, దుర్గారావు,కిరణ్ కుమార్,నబిరసూల్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ సమావేశంలోదివ్యాంగులసమస్యలపై విస్తృతం గా చర్చించారు. గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ మూడు వేల నుండి ఆరు వేలకు పెంచినందుకు,దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ విద్యా అవకాశాలలో స్పోర్ట్స్ కోటాలో చేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.అర్హత ఉన్న దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాల ని, ఇంటి స్థలాలు,ఇండ్లు కేటాయించేటప్పుడు దివ్యాం గులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు తమ బడ్జెట్ లో విధిగా ఐదు శాతం దివ్యాంగుల సంక్షేమానికి వినియోగించాలని, ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలలో దివ్యాంగుల సౌకర్యం కోసం రాంపులు ఏర్పాటు చేయాలని, అంత్యోదయ కార్డులు అర్హత కలిగిన దివ్యాంగులకు మంజూరు చేయాలని, దివ్యాంగుల స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని, దివ్యాంగులలో అవసరమైన వారికి మూడు చక్రాల సైకిళ్లు, స్కూటర్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు ఇతర ఉపకరణాలు అందజేయాలని కోరారు. కేంద్ర దివ్యాంగుల రక్షణ చట్టంపై పోలీసు మరియు ఇతర ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం అవగాహన కల్పించి దివ్యాంగుల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల హక్కులు, రక్షణ చట్టం పై అవగాహన పెంచడానికి త్వరలోనే సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినెల అవసరమైన వారికి మందుల పంపిణీ, ప్రత్యేక ఉపకరణాలు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తా మన్నారు. దివ్యాంగులు తమ సమస్యల పరిష్కారం కోసం నంద్యాల బాలాజీ కాంప్లెక్ లో ఉన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లా కార్య వర్గ సమావేశాలు తరచు నిర్వహించి దివ్యాంగుల సమ స్యల పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు.అధిక సంఖ్యలో దివ్యాంగులు, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** నందవరంలో వెలిసిన సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం 30వేల రూపాయల విరాళాన్ని కొలిమిగుండ్ల వాస్తవ్యులు కొప్పుల శేషశైనా రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఏపిలో వైద్య, విద్య అభివృద్ధికి డా.చంద్రశేఖర్ కృషి చేయాలి – మాజీ ఎంపి టీజీ వెంకటేష్



మాజీ ఎంపి టీజీ వెంకటేష్‌ను సన్మానించిన డా. చంద్రశేఖర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైద్య, విద్య అభివృద్ధికి హెల్త్ యూనివర్సిటీ వైస్–చాన్సెలర్ డా. చంద్రశేఖర్ కృషి చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కోరారు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్–చాన్సెలర్‌గా ఇటీవలే నియమితులైన సీనియర్ కార్డియాలజిస్ట్ డా. చంద్రశేఖర్ మాజీ ఎంపి టీజీ వెంకటేష్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన హెల్త్ యూనివర్సిటీ వైస్–చాన్సెలర్ పదవి కర్నూలుకు చెందిన వైద్యునికి దక్కడం రాయలసీమ వాసులకు గర్వకారణమని అన్నారు. డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితంలో ప్రతి సందర్భంలోనూ టీజీ వెంకటేష్ ఆశీస్సులు తనకు లభించడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సభ్యులు నాగేశ్వర బాబు, వాసుదేవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది – ఎమ్మెల్యే బుడ్డా



చంద్రన్న భీమా అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

**మహానంది, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గాజులపల్లె ఆర్ఎస్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు మన్యం నాగరాజు మృతి చెందగా చంద్రన్న భీమా కింద మంజూరైన రూ. 5 లక్షల నగదును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ప్రతి కార్యకర్తను తన కుటుంబంలా చూసుకుంటుందని పార్టీ నమ్ముకున్న వారికి ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ ఛైర్మెన్ బన్నూరు రామలింగా రెడ్డి, గ్రామ సర్పంచు అస్లాం బాషా, కూటమి నాయకులు నరాల చంద్రమౌలీశ్వర్ రెడ్డి, మారెడ్డి రామయ్య, పాశం శ్రీనివాసులు, రవినాథరావు, మహేశ్వర్ రెడ్డి, పడకండ్ల నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం – బి.సి ఇందిరమ్మ



సమావేశంలో మాట్లాతున్న మంత్రి బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలో రానున్న వినాయక చవితి ఉత్సవాలలో పర్యావరణాన్ని పాడుచేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలకు స్వస్తి పలికి మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ తెలిపారు. ఆదివారంనాడు బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో బి.సి ఇందిరమ్మ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను నిమజ్జనం రోజున చెరువుల్లో వేయడం ద్వార నీరు కలుషితమై దాని ప్రభావం మన తినే ఆహారంపై చూపిస్తుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వాడాలని గణేష్ మండల కమిటీ తీర్మాణించిందని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో వినాయక చవితిరోజున వినాయకుని ప్రతిమలు కొలువుంచి పూజలు చేయడం ఆచారంగా ఉందన్నారు. అయితే ఈ ఏడాది తన సొంత ఖర్చులతో అందరికి అవసరమైన చిన్న వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తామని హామి ఇచ్చారు. శాశ్వత వినాయక ఘాట్లు విషయాన్ని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా కైప వద్ద శాస్వత వినాయక ఘాట్ నిర్మిస్తామని వారు హామి ఇచ్చారు.

## ప్రమాదాలకు నిలయంగా హంద్రీ నది



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని రావూరి గార్డెన్ వద్ద ఉన్న హంద్రీ నది నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదివారం సాయంత్రం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన శ్రీనివాసనాయుడు కృష్ణానగర్ నుంచి బళ్లారి చౌరస్తాకు తన సొంత కారులో వెళుతుండగా రావూరి గార్డెన్ వద్ద బ్రిడ్జిపైన వస్తున్న లారీ కారుకు టచ్ కావడంతో కారు నాలుగు పల్టీలు కొట్టి నదిలో పడింది. అయితే శ్రీనివాసనాయుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. గాయపడిన శ్రీనివాసనాయుడును చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇటీవల వారం రోజుల క్రితం ఓ ట్రక్కు కూడా నదిలోకి దూసుకెళ్లడంతో దిమ్మె దెబ్బతినడంతో పాటు వాహనం కూడా దెబ్బతింది.